
# మనసుకెళ్ళు

పి. అమరనాథశంకర్..




రాజారావుకి ఐదునెల్ల క్రితం ఓ బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. అతను తనకు బ్యాంకులోనే ఉద్యోగం రావాలని ఎన్నో కలలు కన్నాడు. ఎంతో కృషి చేశాడు. చివరకు విజయం సాధించాడు.

ఉద్యోగంలో జాయినైనరోజు అతను పొందిన సంతోషానికి అంతులేకుండాపోయింది. జీవితంలో తను అనుకున్నది ఒకటి సాధించాడు.

ఇక రెండోది సాధించాలి.

అతని రెండో ఆశయం : ఉద్యోగంచేసే ఓ అందమైన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవటం. రాజారావుకి కట్నాలమీద—కానుకల మీద ఆశలేదు. అతనికేకాదు. అతని ఇంట్లో ఎవరికీ కట్నం తీసుకోవాలనే ఆలోచనలేదు.

తను ప్రేమించే ఆమ్మాయి కూడా ఉద్యోగస్తురాలయితే ఆర్థికంగా ఎక్కువ ఇబ్బందులను ఎదుర్కోవలసిన అవసరం వుండదని అతని నమ్మకం. అందువల్లనే రాజారావు ఉద్యోగంచేసే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నాడు.

అతను ఉద్యోగంలో చేరిన మూడునెల్ల తర్వాత ఆ బ్యాంకులోకి సరళ కొత్తగా వచ్చి జాయినయ్యింది.

ఆమెను చూసిన వెంటనే రాజారావు హృదయం ఒక్కసారి సంతోషంతో కొట్టుకున్నది.

సరళ సన్నగా — నాజూగ్గా వున్నది. బంగారు రంగులోవుంది. పెద్దకళ్ళు, సన్నని ముక్కు, ఎర్రని పెదవులు అతడికి ఎంతగానో నచ్చాయి. ఆమెలో అందంకంటే ఆకర్షణ ఎక్కువగా కనిపించింది.

వారం రోజుల తర్వాత రాజారావు — సరళతో బాగానే పరిచయాన్ని పెంచుకున్నాడు. ఇద్దరూ పక్కనే వున్న సీట్లలో కూర్చోవడం కారణంగా ఎక్కువసార్లు ఇద్దరూ మాట్లాడుకోవడం, ఒకర్ని చూసి ఒకరు అనేక సందర్భాల్లో నవ్వుకోవడం జరిగింది.

ఇలా జరిగిన తర్వాత రాజారావు తన మనసులో తప్పకుండా ఆమెనే పెళ్ళి చేసుకోవాలనే కోరికను బాగా పెంచుకున్నాడు...

మరికొన్ని రోజులు అవలీలగా, ఎంతో ఈజీగా గడిచిపోయాయి. ఈ గడిచిన రోజుల్లో రాజారావు — సరళ కావాలనే ఒకరి కళ్లలోకి మరొకరు చూసుకోవటం, తొట్రుపడటం, సిగ్గుపడటం జరిగిపోయి చివరకు ఇద్దరు ఒకర్నొకరు ప్రేమించుకునే దశకు చేరుకున్నారు.

ఒక సెలవురోజు సాయంత్రం రాజారావు ఎగ్జిబిషన్‌కి వెళ్లాడు. అక్కడ అతనికి ఓ స్టాల్ వద్ద నిల్చుని ఏవో బేరం చేస్తున్న సరళ కనిపించింది. ఆమె ఒంటరిగా వుండటం అతనికెంతో ఉత్సాహాన్ని కలిగించింది. అతను గబగబా ఆమె దగ్గరకు వెళ్ళి పలకరించాడు.

ఆమె ఆశ్చర్యంగా "మీరా!" అన్నది.

"అవును. ఒక్కరే వచ్చారేం ?" అన్నాడు.

"మా అమ్మను కూడా రమ్మన్నాను. కాని ఆమె రానన్నది. ఒంటరిగా వచ్చాను."

తర్వాత ఇద్దరూ కొంచెంసేపు ఏవో కబుర్లు చెప్పుకుంటూ నడిచి ఆ తర్వాత ఖాళీగా వున్న ప్రదేశంలో కర్చీఫ్‌లు పరచుకుని కూర్చున్నారు,

తను మనసులో వున్న ఆలోచనలను బయటపెట్టటానికి అంతకుమించిన సమయం రాదని అనుకున్నాడు రాజారావు.

అందుకే అతను "మీతో కొంచెం మాట్లాడాలి" అన్నాడు.

"మాట్లాడండి... బ్యాంకు విషయాలా?" అన్నది సరళ చిరునవ్వుతో —

"బ్యాంకు విషయాలు కాదు...నాగురించి" చిన్నగా అన్నాడు.




# సాధించిన విజయాలు మనకు గర్వకారకమైనవి

మన అవసరాలకు తగినంతగా ఆహార పదార్థాలను మనమే పండించుకుంటున్నాము—అత్యధిక జనాభా గల దేశాలలో భారతదేశము రెండవది, ఇదివరలో ఆహార ధాన్యాల దిగుమతికై అమిత వ్యయం చేయవలసిన దృష్ట్యా, ఇది తక్కువ విజయమేమీ కాదు.

పారిశ్రామికంగా ముందంజ వేసిన ప్రపంచ దేశాలలో మన మొకరము—రేడియోల నుండి కంప్యూటర్ల వరకు, గుండు సూది నుండి అతి సంక్లిష్ట యంత్రాలు, సామగ్రి వరకు సమస్తమూ మనము ఉత్పత్తి చేసుకుంటున్నాము.

ప్రపంచంలోని ఏ యితర దేశం కంటె (అమెరికా రష్యాలు మినహా) శిక్షణ పొందిన శాస్త్రజ్ఞులు, సాంకేతిక వేత్తలు మనకు అధికంగా ఉన్నారు. అనేక వర్ధమాన దేశాలు మన సహకారంతో సంయుక్తంగా పారిశ్రామిక సంస్థలు నెలకొల్పుకున్నాయి.



పంచవర్ష ప్రణాళిక, 20 అంశాల కార్యక్రమాలలో ఉద్దేశింపబడిన కార్య సంపూర్తికి వలసిన నేర్పు, సమర్థతలను ఈ విజయాలు మనకు సమకూర్చాయి.

**విశ్వసనీయమైన భవిష్యత్తు వైపు మనము పురోగమిస్తున్నాము**

davp 83/38

ఎగ్జిబిషన్‌కు వచ్చిన మనుషులు మెల్లగా తిరుగుతున్నారు. జెయింట్ వీల్ గిర్రున తిరుగుతోంది...

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను..."

ఆమె అతడి కళ్లల్లోకి నవ్వుతూ చూసి "అనుకున్నాను" అన్నది.

రాజారావు సిగ్గుపడ్డాడు.

"కేవలం ప్రేమించటమేకాదు... మీరు ఒప్పుకుంటే పెళ్లికూడా చేసుకుంటాను."

సరళ కొంచెం ఆశ్చర్యపడింది. అతను అప్పుడే పెళ్లి గురించి కూడా మాట్లాడతాడని ఆమె వూహించలేదు.

"మీకు ఇష్టమేనా సరళా" అడిగాడతను.

"నాకు ఇష్టమయినా కట్నం ఇవ్వగలిగిన స్తోమతు మాకు లేదు. నాకు తండ్రి లేదు. మా అమ్మ ఎంతో కష్టపడి నన్ను పెంచగలిగింది" అన్నది సరళ.

"నాకు కట్నం అవసరంలేదు సరళగారూ... నాకు మీరు కావాలి... అంతే... చెప్పండి... మీకు ఇష్టమే కదూ" అన్నాడు రాజారావు ఆవేశంగా —

"కేవలం నా ఇష్టమే కాదు రాజారావు గారూ... మా అమ్మతో కూడా ఓ మాట చెప్పాలికదా" అన్నది సరళ.

"అలాగే... మీ అమ్మగారితో చెప్పండి. రేపు మీరు నాకు ఏ విషయం చెప్పాలి. నేను ఇంటికి లెటర్ రాస్తాను. సరేనంటారా?" అన్నాడు.

సరళ తలూపింది.

తర్వాత ఇద్దరూ లేచి అక్కడినించి కదిలారు. పక్కపక్కనే నడుస్తున్న వారిద్దరికీ కూల్‌డ్రింక్ స్టాల్ దగ్గర నిల్చుని డ్రింకు తాగుతున్న రాజేశ్వరి కనిపించింది. ఆమె వాళ్ళు పనిచేసే బ్యాంకులోనే ఎక్కౌంటుగా పని చేస్తోంది. ఆమెకు పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు. ఆమె భర్త ఏదో ప్రయివేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఆమె డ్రింకు తాగుతూ నవ్వుతూ ఓ యువకుడితో మాట్లాడుతోంది. ఇద్దరూ అతన్ని గుర్తించారు. అతను బ్యాంకు మేనేజరు. అతను కూడా నవ్వుతూ డ్రింకు తాగుతున్నాడు.

వాళ్ళిద్దరూ రాజారావుని, సరళని చూడలేదు.

వారిని దాటి వచ్చేశాక "పెళ్ళయి ఇద్దరు పిల్లల తల్లయి అలా పరాయి మగాడితోనవ్వుతూ ఎగ్జిబిషన్‌లో డ్రింకు తాగటానికి ఆమెకు సిగ్గని ఎలా అనిపించడం లేదో నాకు అర్థం కావటం లేదు సరళగారూ. పాపం... ఈ రాజేశ్వరిగారి మొగుడికి ఈ విషయం తెలీదు కదా... తన భార్య చాలా పతివ్రత అని సంతోషపడిపోతూ వుంటాడు... కదూ!" అన్నాడు రాజారావు.

సరళ మాట్లాడలేదు.

ఎగ్జిబిషన్ గ్రవుండ్సు నించి బయటకు వచ్చిన తర్వాత "ఇక నే వెళతాను... రేపు మీరు నాకు మీ నిర్ణయాన్ని తెలియజేస్తారు కదూ" అన్నాడు రాజారావు.

"రేపటివరకూ అవసరంలేదు రాజారావు గారూ... నా నిర్ణయాన్ని ఇప్పుడే తెలియజేస్తాను. మిమ్మల్ని పెళ్లి చేసుకోవటం నాకు ఇష్టంలేదు. ఎందుకంటే మీది చాలా సంకుచితమైన మనస్తత్వం అని ఇప్పుడే అర్థమయింది. ఎలాగంటే — మనం కలుసుకున్నట్టే రాజేశ్వరి— బ్రాంచి మేనేజరు ఎగ్జిబిషన్‌లో కలుసుకుని వుండొచ్చు... ఒకే ఆఫీసులో పనిచేసే ఉద్యోగులు ఒకరిలో ఒకరు కొంచెం చనువుగా మాట్లాడుకోవటం — నవ్వుకోటం చాలా సహజమైన విషయం. అలాంటి సహజమైన విషయాన్ని మీరు ఎంతో అసహజమైన విషయంగా చిత్రించి వాళ్ళిద్దరికీ ఏదో సంబంధం వున్నట్టూ, ఆమె తన భర్తను మోసం చేస్తున్నట్టూ మాట్లాడారు. మీ మాటల్లోనే మీ దృష్టి తెలుస్తోంది. మీ సంస్కారం బయటపడుతోంది. మీలాంటి మనిషిని నేను కోరుకోలేను. సారీ... ఈ విషయం గురించి మరచిపొండి" అని అక్కడి నించి వెళ్ళిపోయింది సరళ.

స్థాణువులా నిలబడిపోయాడు రాజారావు. అతని మెదడులో ఆలోచనలు జయింట్‌వీల్‌లా గిర్రున తిరుగుతున్నాయి. ★